# విపశ్యన మాసపత్రిక

VOLUME : 3 NO - 6 1 SEP, 2008

*(సాధకుల ప్రేరణ కొరకు ఉద్దేశించబడిన తెలుగుమాస పత్రిక)*

విపశ్యన అంతర్జాతీయ ధ్యాన కేంద్రం, ధమ్మఖేత్, వనస్థలిపురం, హైదరాబాదు - 70


## "ధర్మవాణి"

| | |
|---|---|
| *సుఖమ్ యావ జరా సీలమ్* | జీవనపర్యంత శీలపాలన సుఖకరం. |
| *సుఖా సద్ధా పతిట్ఠితా* | నిలకడైన శ్రద్ధ సుఖకరం. |
| *సుఖో పన్నాయ పటిలాభో* | ప్రజ్ఞాసంపత్తి సాధన సుఖకరం. |
| *పాపానమ్ అకరణం సుఖమ్.* | పాపకార్యాలు చేయకుండుట సుఖకరం. |
| *.... ధమ్మపద-333* | |

## వీరి సహాయం మరువలేను

నేను నా జీవితపు మలి సంధ్యలో ఉన్నాను. 85వ సంవత్సరములో అడుగు పెట్టాను. నేను కృతజ్ఞత తెలుపాలనుకొంటున్న వ్యక్తుల పేర్ల చిట్టా చాలా పెద్దది. వారందరి ధర్మ సేవా వివరాలను ఈ చిన్న వ్యాసములో పొందు పరచడం వీలుకాని పని. నా ఆధ్యాత్మిక పయనాన్ని గురించి పుస్తకం వ్రాసే సమయం దొరికితే బహుశా నేను వారిందరికి న్యాయం చేయగలను. ఎవరి పేర్లయితే ఈ వ్యాసములో చేర్చబడలేదో, వారు బాధ పడవద్దు. సమయాభావాన్ని, స్థలాభావాన్ని అర్థం చేసుకొని, మైత్రి భావనలతో ఉండగలరు.

శీల సంపన్నులైన నాతల్లి తండ్రులు మరియు నా కుటుంబ సభ్యులకు నేను అత్యంత కృతజ్ఞుడను. నా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులైన పండిట్ కళ్యాణ దత్ దుబే, మదన్ మోహన్ శర్మలకు నేను కృతజ్ఞుడను. ధర్మములో క్రొత్త జన్మ నిచ్చిన నా ధర్మతండ్రి పూజ్యశ్రీ సాయాజి ఊ బా ఖిన్ గారికి నేను అత్యంత కృతజ్ఞుడను. నా ధర్మతల్లి డా మ్యాత్విన్ గారికి, నా సహచరులు మరియు నాకు ధర్మ క్షేత్రములో సహాయపడిన ప్రొఫెసర్ ఉ కో లె, ఉ బా పో, ఉ తి న్ ఇన్ మరియు సహరచయిత ఉ పర్‌గు లకు నేను కృతజ్ఞుడను.

**ఇక నా ఇతర కుటుంబసభ్యుల గురించి :**

నేను విపస్సనాచార్యుడనయిన తొలి నాళ్ళ నుండి నాకు ఊతమిచ్చిన నా జ్యేష్ఠ సోదరుడు బాలకృష్ణ గారికి నేను కృతజ్ఞుడను. మయన్మార్ (బర్మా) లో తమ ఉద్యోగ వ్యాపారములను వదలి శరణార్థులుగా ఇక్కడకు వచ్చిన వారిని వారి వారి భారతీయ బంధువులు చులకనగా చూసిన సంఘటనలను భారత దేశములో ధర్మ ప్రచారము చేస్తున్నపుడు, నేను చాలా సార్లు గమనించాను. ఒక సందర్భములోనైతే ఒకాయనను తన కన్నకొడుకే మోసం చేసాడు. కాని నా విషయములో ఇక్కడకు వచ్చిన తరువాత నా కుటుంబ వ్యాపారములలో కాని, పరిశ్రమలలో గాని నేను ఒక్కనాడైన పని చేయలేదు. అయినప్పటికి నేను వచ్చిన 8 సంవత్సరముల తరువాత నా అన్నదమ్ములు వ్యాపారములను, ఆస్తులను పంచుకొనే సమయంలో ఉదారస్వభావుడైన నా అన్నగారు నాకు మిగతా వారితో పాటు సమాన వాటా ఇచ్చారు. ఆ 8 సంవత్సరములలో నా అవసరములన్నీ ఆయనే తీర్చారు. మొట్టమొదటి విపస్సన శిబిరము లగాయతు అన్ని శిబిరము లకు అయిన ప్రయాణపు ఖర్చులు, భోజనపు ఖర్చులు మరియు దానము చేయుటకు డబ్బులు ఆయనే ఇచ్చారు. నేను వచ్చిన కొత్తలో ఆయన తన ఆఫీసులో అప్పుడే ఉద్యోగములో చేరిన హిందీ టైపిస్ట్ అయిన రాంప్రతాప్ యాదవ్‌ను నాకు రాత్రింబవళ్ళు సేవచేయమని ఆదేశించారు. అప్పటి నుండి ఆయన నారాయన్ దాసర్‌వార్‌తో కలిసి అంకిత భావముతో సేవచేస్తూనే ఉన్నాడు.

ఆ సమయములో వేరే ఆధ్యాత్మిక మార్గము అనుసరిస్తున్నప్పటికి కూడా, నా అన్నగారైన బాలకృష్ణ గారు విపస్సన విస్తరణలో నాకు సాయపడ్డారు. ఇప్పుడు పూర్తిస్థాయి విపస్సన ఆచార్యులుగా ఆయన ఎల్. శివప్ప మరియు ఇతరుల సహాయముతో దక్షిణ భారత దేశపు ధ్యాన కేంద్రములను పర్యవేక్షిస్తున్నారు. దివంగతులైన నా సోదరుడు బాబులాల్ కూడా నాకు సహాయ సహకారముల నందించినారు. తరువాత ఆయన విపస్సనాచార్యులు అయ్యారు.

నాధర్మ సేవలో నాకుమారులు కూడా సాయపడ్డారు. నేను నా కుటుంబము నుంచి నా వాటాగా సంక్రమించిన వ్యాపారములను, డబ్బును వాళ్లకే ఇచ్చివేసాను. ఈ వ్యాపారములలో సహాయం చేయుటకు నేను వారితో పాటు ఒక్కో రోజైన కూర్చున్నది లేదు. నేను శిబిరములలో సేవ చేయడానికి అయ్యే నాప్రయాణపు మరియు ఇతర ఖర్చులను వారే భరిస్తూ ఉన్నారు. నావైద్య ఖర్చులు మరియు ఇతర అవసరములను వారే పూర్తిగా తీరుస్తున్నారు. అందువలననే నేను నాపూర్తి సమయాన్ని ధర్మసేవకే అంకితము చేయ గలిగాను. నా పెద్దన్న గారు కనుక మాకుటుంబ వ్యాపారములలో నన్ను పాల్గొనమని ఆదేశించి ఉంటే భారత దేశములో విపస్సన పునరుద్ధరణ మరియు ప్రచారము అనే ఉత్తమ కార్యమును నేనెలా పూర్తి చేయగలిగి ఉండేవాడను? నాకుటుంబ ఆస్తులు విభజించుకొన్న తరువాత నా కుమారులలో ఎవరికి కూడా వ్యాపారములలో తగినంత అనుభవము లేదు. వారు గనుక వ్యాపారములలో సాయపడమనీ, మార్గ దర్శకము చేయమనీ గట్టిగా కోరియున్న; వారి అనుభవ రాహిత్యము నాకు తెలియడం వలన వ్యాపారములో నేను గనుక ప్రవేశించియున్న, ప్రపంచములో విపస్సన ప్రచారమును నేను ఎలా నిర్వర్తించ గలిగి ఉండేవాడను? ధర్మజ్ఞానాన్ని వేలాది మందికి ఎలా విస్తరించ గలిగి ఉండే వాడను? అనుభవరాహిత్యము వలన నా కుమారులు మొదట్లో కొన్ని ఒడిదుడుకులను ఎదుర్కొన్నారు. అయినప్పటికి అతీత భావముతో నేను సేవ చేయడానికి వీలుగా వారు నన్ను నా ప్రాపంచిక బాధ్యతలనుండి విముక్తి పరిచారు. ఇప్పుడు నాపిల్లలు పెద్దవారైనారు. వాళ్ళపిల్లలు అనగా నా మనుమలు

వ్యాపారములో ప్రవేశించారు. త్వరలోనే నాపిల్లలు తమ వ్యాపార బాధ్యతల నుండి బయట పడే సమయం వస్తుంది. అంతకు ముందు నా తమ్ముడు రాధే శ్యాం చేస్తుండిన పనులైన విపస్సన పుస్తకములు, C.D, D.V.D ల ప్రచురణ బాధ్యతలను నాకుమారుడు శ్రీప్రకాశ్ చూస్తున్నాడు. ధర్మము యొక్క యితర క్షేత్రములలో సేవచేసి పుణ్యపారమితలు పెంపొందించుకోవాలని నా కుమారులెవరైనా కోరుకొంటే నేను సంతోషిస్తాను.

చివరిగా నేను నా జీవిత భాగస్వామిని ఎలా మరిచి పోగలను? ఈ సుదీర్ఘమైన ధర్మ యాత్రను ఆమెతోడు లేకుండా నేనెలా విజయవంతముగా పూర్తి చేయగలిగి ఉండేవాడను?

భిక్షువులలో కీ.శే. రేవతుధమ్మాజి గారికి మరియు భిక్షువు U. రత్న పాలజి గారికి నేను కృతజ్ఞుడను. మనస్ఫూర్తిగా నాకార్యమునకు ఊతమిచ్చిన అనాగారిక మునీంద్రజీ గారికి నేను కృతజ్ఞుడను.

**ఇతర సేవకుల అందరి ఎడల అంతులేని మైత్రి :-**

ముంబైలో మొదటి శిబిరము దయానంద్ అడూకియా మరియు ఆయన కుమారుడైన విజయ్ అడూకియాలచే ఏర్పాటు చేయబడినది. ముంబయి శిబిరము తరువాత చెన్నైలోని మొదటి శిబిరము నా అన్నగారిచే ఏర్పాటు చేయబడినది. ఉత్తర భారతదేశంలోని మొదటి శిబిరము నాస్నేహితుడు మరియు రచయిత అయిన యస్పాల్ జైన్చే ఏర్పాటు చేయబడినది. తదుపరి వివిధ ప్రదేశములలో శిబిరములు నిర్వహించబడడం మొదలైనది.

బుద్ధగయలో శిబిరములు ద్వారకో సుందరాణిచే ఏర్పాటు చేయబడినవి. సాయంకాలం ప్రవచనములు వినుటకు ఓ రెండు శిబిరములకు విచ్చేసిన జయప్రకాశ్ నారాయణ్ ఎంతో ప్రభావితులయ్యారు. కాని ఆయన అర్ధాంగి ప్రభావతిగారి అనారోగ్య కారణంగా ఆయన శిబిరములో చేరలేక పోయినారు. అయినప్పటికి నాశిక్లోని సర్వసేవాసంఘ్ యొక్క వార్షికోత్సవ సమావేశమునకు నన్ను ఆహ్వానించి నా ప్రవచనమునకు ఏర్పాట్లు చేసినారు. ఆ కారణమున సంఘ అధ్యక్షులైన సిద్ధరాజు దద్ధ మరియు ఇతర ప్రముఖ సంఘ నాయకులు శిబిరములలో పాల్గొన్నారు.

గాంధీజీ గారి కోడలు నిర్మల గారు వార్ధాలోని సేవాగ్రామ్లో శిబిరము ఏర్పాటు చేసినారు. గాంధీగారి వృద్ధ సహచరులు చాలా మంది దాంట్లో పాల్గొన్నారు. ఆ శిబిరము చేసిన వారు నన్ను పవనార్లోని వినోబాభావేగారి ఆశ్రమానికి తీసుకువెళ్ళి ఆయనతో ఒక సమావేశము ఏర్పాటు చేసినారు.

ఆయన సవాలు చేసిన మీదట పిల్లలకొరకు మొదటి శిబిరము బీహార్లో గ్రామంలోని స్కూలులో జరిగింది. తరువాత జైళ్ళలోని ఖైదీల కొరకు మొదటి శిబిరము జైపూర్ సెంట్రల్ జైలులో జరిగింది. ఈ రెండు విధములైన శిబిరములు భారత దేశమంతటా నడపబడుతూనే ఉన్నవి.

జైపూర్లో జరిగిన ఒక కోర్స్ వలన రాజస్థాన్ హోం సెక్రటరీ రాంసింగ్, ఆయన భార్య లాభపడ్డారు. రాజస్థాన్ ప్రభుత్వపు ఇతర ఉన్నతాధికారులైన ఎస్.ఎన్.టాండన్, ఎస్. అడవియప్ప, వారివారి భార్యలు ధర్మము వలన లాభపడ్డారు. వీరందరూ కూడా విపస్సన వ్యాప్తిలో కీలక పాత్ర పోషించారు. రాజస్థాన్లో విపస్సన వ్యాప్తిలో విమల్ చంద్ సురానా, శేర్ సింఘ్, కీ.శే. రామ్నివాస్ శర్మ మరియు కీ.శే. పలివాల్ సహాయపడ్డారు.

బీహార్ జైల్లో ఒకశిబిరమును విజయవంతంగా నిర్వహించడం ద్వారా నా ధర్మపుత్రిక కిరణ్ బేడి ప్రపంచంలోని అనేక దేశములలోని ఖైదీలు విపస్సన ద్వారా లబ్ధిపొందేందుకు మార్గము సుగమం చేసారు.

ఇగత్ పురిలోని ధమ్మగిరి స్థాపించడం లోను, నిర్వహించటలోను శ్రీరాం టపారియా పెద్దపాత్ర పోషించారు. మహేశ్వరి సామాజిక వర్గానికి చెందిన కీ.శే. లక్ష్మి నారాయణ్ రారి పూనాకు చెందిన కీ.శే. రామ్సుఖ్ మంత్రి, తోష్ణివాల్ కుటుంబము మరియు ఎస్.ఎస్. టపారియా విపస్సన శిబిరములలో పాల్గొని విపస్సన వ్యాప్తికి తోడ్పడ్డారు.

శివ్జి భాయ్, హరక్చంద్ గాలా, దీప్చంద్ షా, ముకుందరాయ్ బదాని, డాక్టర్ భీమ్సీ మరియు శ్రీమతి పుష్ప సావ్లా, ప్రేమ్జీ మరియు మధు సావ్లా; వీణా గాంధి, కీ.శే. నాథు భాయ్, కౌశల్యపారేఖ్, రతిలాల్ మరియు చంచల్ సావ్ల, మహాసుఖ్ మరియు మంజు ఖన్దార్, శాంతిషా, సుధీర్ మరియు మాధురి షా, మరియు వారి కుంటుంబము, కాశ్యప్ మరియు కమల ధర్మ దర్శి, జయేశ్ సోని, మనహర్ పటేల్, రాజుభాయ్ మెహత, జయంతి లాల్ ఠాకర్, అనిల్ ధర్మదర్శి, ఇంద్రవదన్ కొరాడియా, బచుభాయ్షా, కీ.శే.రతిలాల్ మెహతా మరియు వారి కుటుంబము మరియు చాలా మంది యితరుల సహాయ సహాకారముల వలన జైన్, గుజరాతి, మరియు కచ్ వర్గములలో విపస్సన బాగా వికసించింది.

తేరాపంత్ ఆచార్య తులసి గారు తమ స్త్రీ, పురుష సాధువులందరూ కూడా విపస్సన ద్వారా లాభము పొందేటట్లు చేసారు. అదే విధంగా ప్రముఖ ఆచార్యులు డా. శివమునిజి, రాజ్గిరి యొక్క అమర్ మునిజి, మునిశ్రీ అమరేంద్ర విజయజి, ఆచార్య మునిశ్రీ భువన చంద్రజి, మహాసతి కరుణాబాయి మరియు ఇతర ప్రముఖ జైన ఆచార్యులందరూ విపస్సన ద్వారా లబ్ధిపొందారు. ఆవిధంగా జైన వర్గం లోని చాలా మంది విపస్సన శిబిరములలో చేరారు.

నాధర్మ పుత్రిక అయిన ఉషా మోదక్, ఎన్.ఒ. పాటిల్, ప్రకాశ్ బోర్సే, విశ్వంబర్ దాహత్, డాక్టర్ ధనంజయ్ చవాన్, డా. హమీర్ మరియు డా. నిర్మలా గాన్లా, దినేశ్ మేశ్రాం, ప్రకాశ్ మహాజన్, విమల మహాజన్, మహావీర్ పాటిల్, చంపాలాల్ ఖిన్వసర, సుధాకర్ ఫన్డే, ఎన్.వై. లోఖన్డే, దిగంబర్ ధన్డే, కమలాతాయ్ గవాయ్, కీ.శే. రాజారామ్ బేరి, అరుణ్ సూర్యవంశీ మరియు ఇతరుల వలన ధర్మము మహారాష్ట్ర అంతా వ్యాపించింది. భారతదేశంలో ధర్మవ్యాప్తిలో ఈ క్రింది వారు కూడా సహాయం చేసారు. గీతా కెడియా, సత్రిన కటకం. ఖద్దారియా, కురూప్, జయా మోడి, పాయ్ కుటుంబము, రాజేంద్ర సింఘ్, ఇలాదేవి అగర్వాల్, బాల్రాజ్ ఛద్దా, చిక్కనారాయణప్ప, డా. ఛొక్కాని, సుధా మరియు మోహిని దలాల్, ఛోత్మల్ గోయంకా, డా.సుబ్రహ్మణ్యం, ఎల్.ఎన్. తోడి, మోహన్రాజ్ అడ్ల, రవిరెడ్డి, ప్రవీణ్ భల్లా, సజ్జన్ దేవి ధరివాల్, రామేశ్వర్ శర్మ, మదన్ ముథా, కీ.శే. జె.కె. త్రివెవాలా మరియు వాసుదేవ్ కామత్

మహారాష్ట్ర ప్రభుత్వములోని ఉన్నతాధికారులైన రత్నాకర్ గైక్వాడ్, D.R. పరిహార్, డా.ప్రేమ్సింఘ్ మీన, ఎస్. కృష్ణ మరియు ఇతరుల ప్రయత్నాల కారణంగా చాలా మంది ప్రభుత్వ అధికారులు విపస్సన శిబిరాలలో పాల్గొన్నారు.

ప్రొ॥ ప్యారెలాల్, సుశీల ధర్, అశోక్తల్వార్, కీ.శే. డా. ఓమ్ప్రకాశ్, కీ.శే. డా. విఠల్ దాస్ మోడి, కీ.శే. గురుముఖ్ సిద్ధు, రాజేశ్ గుప్త, మంజు వైశ్, అశోక్ మరియు ఉమాకేల, డా. నారాయణ్ మరియు శార్ద వధ్వాని, గోపాల్ శరణ్, పుష్ప సింఘ్ మరియు ఇతరులు ఉత్తర మరియు మధ్య భారతదేశంలో ధర్మ వ్యాప్తిలో సహాయ పడ్డారు.

శశికాంత్ మరియు డా.శార్ద సంఘ్వి. దేశ్బంధు గుప్త, సుభాష్ చంద్ర, నయన్ షా, వల్లభ్ భన్సాలి, కీ.శే. రాధేశ్యాం గోయంకా, దుర్గేశ్ షా, ధనేశ్ షా డా. రోహిశెట్టి మరియు యితరులు విపస్సన పరిశోధనలోను, వ్యాప్తిలోను కీలక పాత్ర పోషించారు.

ధామస్ క్రిస్‌మన్, కీ.శే.రాధేశ్యాం గోయంక, ప్రీతి దెఢియా, ధనేశ్ షా, క్రెయిగ్ మిల్లర్, బిల్ న్యుజన్ట్ ఫ్రాంక్ స్నో, రామ్‌నాథ్ షెనోయ్, జినో మోరినా, బ్రిహాస్ సారథి మరియు జయప్రకాశ్ గోయంకలు ఆధునిక ఎలక్ట్రానిక్ మెయిల్ సౌకర్యం కల్పించుట, వెబ్‌సైట్ వృద్ధి చేయుట మరియు డేటా ఎంట్రీలలో ప్రశంసనీయమైన పాత్ర పోషించారు. వారి అవిశ్రాంత ప్రయత్నము వలన అనంతమైన విపస్సక సాహిత్యము, త్రిపీటికములు అంతా, విపస్సన పత్రికలు మరియు ధ్యానసాధనకు సంబంధించిన వివరణాత్మక సమాచారం ఇంటర్‌నెట్‌లో ఉపలబ్దం అయ్యింది.

ఎస్.ఎన్.టాండన్, డా.పాల్ ఫ్లీచ్‌మేన్, డా.సావిత్రి వ్యాస్, బిల్ మరియు వర్జీనియా హేమిల్‌టన్, రామ్ అవధి వర్మ మరియు ఇతరులు విపస్సన సాహిత్యమునకు ఎంతో సహాయపడ్డారు.

బిల్‌హార్ట్ నాప్రియమైన ధర్మ పుత్రులలో ఒకరు. ఆయన రచించిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ (జీవన కళ) అను పుస్తకము విపస్సనను ప్రపంచం మొత్తానికి పరిచయం చేసింది. ఈ పుస్తకం చాలా భాషలలోనికి అనువదించబడి ప్రచురించబడింది. ఇంకనూ అనువదించబడుతూ ప్రచురించబడుతూనే ఉంది. వేలకొద్దీ ప్రతులు అమ్ముడయ్యాయి. ఆయన ఆర్జించిన పారిమితలు అపారమితము.

నేపాల్ యొక్క యదుకుమార్ సిద్ధి, మణిహర్ష్‌జ్యోతి, ఉత్తమ్‌రత్న ధాక్వా, నాని మాయియ మనన్‌ధర్, ఆనంద్ రాజ్ శాక్య, డా.రూప్‌జ్యోతి, బోధి బజ్రా, బేద్‌నాథ్, మదన్ మరియు యితరులు, థాయిలేండ్స్ యొక్క నిరంద్ మరియు సుత్తి చాయోదయ్, శ్రీలంక యొక్క బ్రిండ్‌లే (ఇప్పుడు వెన్ సిద్ధార్థగారు) మరియు దమయంతి రీత్వట్టే, మయన్మార్ యొక్క డా. కేవెయిన్, డాయమమానెయింగ్, ఉథాంగ్‌పె, డామ్యింట్ మ్యింట్ టిన్, డాసామ్యఈ, సుశీల, ఉశ్వే (బన్వారిలాల్) గోయంకా, పరశురామ్‌గోతమ, డావిన్‌క్వి, ఉక్యాఖిన్, డా. డామ్యామ్యా, డాసెయిన్‌సెయిన్, ఉటిన్‌మాంగ్‌ష్వే, ఉ ధీన్ అంగ్ మరియు ఇతరులు, ఇరాన్ యొక్క దార్యూప్ నే జోహర్, మంగోలియా యొక్క షిరెందెవ్, కంబోడియా యొక్క మియున్ టాన్, పిలిప్పీన్స్ మరియు వియత్నాంలకు సేవ చేయుచున్న క్లాస్ మరియు నాడియా హెల్విగ్, జపాన్‌కు సేవచేయుచున్న అత్సుషి, తైవాన్ నుండి జార్జి హసియావో మరియు వెనరబుల్ మింజియాగారు. ఆస్ట్రేలియా నుండి పాట్రిక్ గివన్, విల్సన్, జిన్నిమెక్‌లి ఆడ్, కీ.శే. గ్రహంగాంభి, అన్నె, మైఖేల్, ట్రిష్ బార్నెస్, వోకర్ బోచ్‌మేన్, డోరిస్ హెర్‌మాన్. మలేషియా, ఇండోనేషియా మరియు సింగపూర్‌లకు సేవచేస్తున్న డాన్ మరియు సెల్లిమెక్‌డొనాల్డ్, న్యూజిలాండ్ యొక్క రాస్‌రేనాల్డ్స్, యు.కె. యొక్క కీ.శే. డా. గాంధి, డా. జాన్ మరియు జోన్న లక్స్‌ఫోర్డ్, డా. ఖిన్‌మాంగ్ ఆయే మరియు డా. డాక్విసెయిన్, కిర్క్ మరియు రెయినెట్టి బ్రౌన్, క్రిస్ మరియు సచికో వీడెన్, ఫ్రాన్స్‌కు సేవ చేస్తున్న స్టీవ్ మరియు ఆల్‌వెన్‌స్మిత్, ఏండి, కరోలిన్, డా. ష్వె మరియు సేన్‌సేన్, ఇయాన్ మరియు డా. షెలీన హేతరింగ్ టన్, స్పెయిన్ యొక్క మార్టిన్ మరియు డెనిస్టీఫెన్స్ బెల్జియం యొక్క డిర్క్ మరియు మెయిక్, జర్మని యొక్క ఫ్లోలెమేన్, హెయిన్స్ మరియు బ్రన్ హిల్‌డే, అమెరికా యొక్క బెర్రి మరియు కాతే లేపింగ్, హేరి మరియు వివియన్ స్నైడెర్, బిల్, అన్నె డా. జాక్యేస్, డెనిస్, రిక్ మరియు గెయిర్ క్రచర్, బ్రూస్ మరియు మారీన్ స్టివార్ట్, బెన్ మరియు కేథి, టిమ్ మరియు కారెన్, పార్కర్, లారామిల్స్, చైనాకు సేవ చేస్తున్న ఫిలిక్స్ లీ మరియు యుయెన్, దక్షిణ అమెరికాకు సేవ చేస్తున్న ఆర్థర్ నిఖోల్స్ మరియు డేనియల్ మేయర్, కెనడా యొక్క డా. జియో మరియు కేథిపోలాండ్, బాబ్, జెన్ని, ఎలైన్ రాచెల్, ఈవిచాన్సే మరియు ఇతరులు ప్రపంచ వ్యాప్తంగా ధర్మ విస్తరణలో ప్రముఖ పాత్ర పోషించారు.

**ఓ ముఖ్య సంఘటన**

శిబిరాలు నిర్వహించడానికి నేను ప్రపంచ యాత్ర చేస్తున్న సమయమది. నేను జపాన్ చేరినపుడు ఓ ముఖ్య వ్యక్తి టెలిఫోన్ ద్వారా ఓ పుకారు వ్యాప్తి చేసాడు. అదేమంటే పూజ్యశ్రీ ఊబా ఖిన్ గారు నాకు ఇస్తున్న తమ ఆశీస్సులను ఆసరాను ఉపసంహరించుకొన్నారని, శిబిరములలో కనీసము నాకు మైత్రి కూడా ఇవ్వరని. ఈ వార్తా అందరినీ డీలా పడేలా చేసింది. ఇదే కనుక నిజమైతే నేను ఇక శిబిరాలు నిర్విహించకూడదని నాకుకూడా అనిపించింది. జపాన్‌లోను ఇతర చోట్ల అన్ని శిబిరాలను రద్దుచేసి నేను ఇంటికి తిరిగి వెళ్లి పోవాలనిపించింది. మేము ధర్మ పుత్రిక సచికో ఇంట్లో ఉంటున్నాము. ఈ అప్రియ వార్తి ఒక నమ్మకముగా కనపడే వ్యక్తి ద్వారానే వ్యాప్తి చేయబడింది. ఈ వార్త ప్రకారము సాయాజి ఊ బా ఖిన్ గారి పరంపరలో నేను ఇక ఒక ఆచార్యుడను కాదు కాబట్టి మమ్మల్ని వెళ్లిపొమ్మని సచికో చెప్పి ఉండవచ్చు కాని ఆమె అలా చేయలేదు.

తరువాతి శిబిరము రద్దుచేయ వద్దని అక్కడ ఉన్న ధ్యానులందరకు జాన్ బీయరీ ప్రతిపాదించాడు. ఈ వార్తా దుర్భావన కారణంగా వ్యాప్తి చేయబడి ఉండవచ్చునని, శిబిరము నిర్వహించ బడవలసిందేనని, మైత్రి కనుక దుర్భలముగా ఉంటే మిగతా శిబిరములు రద్దుచేయవచ్చునని వారు సూచించారు. శిబిరము విజయవంతంగా నడపబడింది. మైత్రి ఇంతకుముందు కంటే బలంగా ఉందని అందరూ అన్నారు. శిబిరములు రద్దవకుండా చూసిన జాన్ బీయరికి నేను కృతజ్ఞుడను. లేని ఎడల భవిష్యత్ శిబిరాలన్ని ఆగిపోయి ఉండేవి. ఈ శిబిరము యొక్క విజయము కారణంగానే సాయాజి గారి మైత్రి మరియు ఆశీస్సులు తప్పకుండా నాకు ఉన్నవని నాతో సహా అందరము ప్రగాఢంగా విశ్వసించాము. ఎలాంటి అవాంతరములు లేకుండా తరువాతి శిబిరములు విజయవంతంగా నడుపబడినవి. ఈ సంఘటన గుర్తుకొచ్చినప్పుడల్లా నేను అపరిమిత మైత్రితో నిండిపోతుంటాను.

**మరో సంఘటన :-**

ఉత్తర అమెరికాలో నిర్వహించబడిన నా మొదటి శిబిరమునకు ప్రారంభంలోనే చాలా మంది కొత్త సాధకుల నుండి డబ్బు వసూలు చేయబడిందనే విషయము ఆ శిబిరము పూర్తయిన తరువాత నాకు తెలిసింది. నేను చాలా విచారించాను. బాధపడ్డాను. ఎందుకంటే ఇది శుద్ధ ధర్మాచరణకు పూర్తిగా వ్యతిరేకమైనది. అంతకు ముందు 10 సంవత్సరములలో భారతదేశము లో నిర్వహించడిన ఏ శిబిరములోను ఇలాంటిదేది జరుగలేదు. శిబిర నిర్వణకు సరిపడ డబ్బులేదని నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరము నిర్వహణకు తగినంత డబ్బు లేకపోతే, అసలు శిబిరమే నిర్వహించకుండా ఉండవవలసినదని నా కనిపించినది. ఇక ముమ్ముందు అమెరికాలో శిబిరాలు చేయకూడదని నేను నిర్ణయించుకొన్నాను. ఇది విన్న వెంటనే నా ధర్మ పుత్రిక కాతే ప్రట్ (లేపింగ్) భవిష్యత్ శిబిరాలకు సరిపడే డబ్బును దానం చేసింది. అందువలన అమెరికాలో వరుసగా శిబిరములు నిర్వహించబడడం మొదలైంది. నాకది గుర్తుకొచ్చినప్పుడల్లా సంతోషముతోను ధర్మపుత్రిక కాతే మీద మైత్రి తోను నేను నిండిపోతుంటాను.

**ఇంకో సంఘటన :-**

ఇంగ్లాండ్ లో శిబిరము జరుగుతూ ఉంది. భారత దేశములోనే కాక పశ్చిమ దేశాలలో కూడా శిబిరములు నిర్వహించమని చాలా విజ్ఞప్తులు ఉన్నాయి. అన్ని ప్రదేశములకు వెళ్ళి శిబిరములు నిర్వహించడము నా ఒక్కడి వల్ల కాదు. చాలా మంది సాధకులు విపస్సనలో పరిపక్వము చెంది విపస్సన బోధించడానికి సిద్ధంగా ఉన్నారు. కాని ప్రతీ సాయంకాలము ఉండే ప్రవచనములు ఇవ్వడం వారికి కష్టమైన పని ఫ్రాన్స్‌కు చెందిన జోన్‌క్లాడ్, చికాగోకు చెందిన డా. సుఖ్‌దేవ్

సోని నా ప్రవచనాలను వీడియోటేపులలో కాపి చేసి, వాటిని నేను నియమించిన సహాయక ఆచార్యులకు గనక ఇచ్చినట్లయితే వారు వాటిని సాధకులకు చూపించ వచ్చుని ప్రతిపాదించారు. నా ప్రవచనాలను వీడియో టేపులుగా తీయుట ప్రారంభమై ధర్మ ప్రచారమునకు తలుపులు తెరవడమయ్యింది. వీడియో టేపులు చిత్రీకరించుటకు వారు ఉపయోగించిన పద్ధతి (Format) ఇతర దేశములలో ఉపయోగించుటకు వీలు కానప్పటికి ఇది ఒక ముఖ్యమైన ఒరువడికి తెరదీసినట్లైంది. వీరిద్దరిని నేను కృతజ్ఞతతో గుర్తుంచు కొంటాను.

నేను అమెరికా పర్యటించినపుడు థామస్ క్రిస్‌మన్ ప్రస్తుత మున్న టేపులనుండే ప్రపంచమంతా ఉపయోగించడానికి వీలుపడే వీడియోటేపులను వి.హెచ్.ఎస్. ఫార్మేట్‌లో తయారు చేస్తానని చెప్పారు. ఆయన కృషి ఫలితంగా వందలాది మంది సహాయక ఆచార్యులు నా ప్రవచనములను వీడియోటేపుల ద్వారా ఉపయోగించడానికి వీలయింది. ప్రవహించడం మొదలైంది. నాధర్మ పుత్రుడైన థామస్ ఆర్జించిన పారమితులు అపారము.

ఐలోనా మరియు అయిలెట్ తీసిన "డూయింగ్ టైం, డూయింగ్ విపస్సన" (Dooing time Dooing Vipassana) అనే డాక్యుమెంటరీ చిత్రం చాలా బహూమతులను గెలుచుకొంది. మరియు చాలా జైళ్ళలో విపస్సనను ప్రవేశ పెట్టడానికి దారి తీసింది. వారి ఇతర చిత్రములు మరియు డానెన్‌ఫీల్డ్ చిత్రములు విపస్సన ప్రచారములో ముఖ్యపాత్రను పోషించాయి

అన్ని రకముల దృశ్యశ్రవణ టేపులను శిబిరాలకు సంబంధించిన సి.డి లను మరియు ఇతర టేపులను సరిగా భద్రపరచుట, పంపిణీచేయుట, లిప్యంతరీకరించుట వంటి కీలక పనులను లారీ మరియు రూత్‌లు చాలా సంవత్సరాలుగా చాలా శ్రద్ధగా నిర్వర్తిస్తున్నారు. ఈ టేపులన్ని కూడా సరిగా రక్షింప బడటానికి తగు చర్యలు ఇప్పుడు తీసుకో బడ్డాయి.

నాధర్మపుత్రులైన డా. ధనుంజయ చవాన్ మరియు డా. రోహిశెట్టి తమ జీవనాధారము సైతము త్యాగము చేసి వారి కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తూనే నాకు ధర్మానికి సేవ చేస్తున్నారు. ఏదో ఒకటి రెండు రోజులు కాదు సంవత్సరాల తరబడి.

సేవ చేసే వారందరి యొక్క సాధకులందరి యొక్క పారమితలు వృద్ధి చెందుతూనే ఉండు గాక! ప్రాణి కోటి యంతయు సంతోషముగా ఉండుగాక! ప్రాణికోటి యంతయు శాంతి యుతంగా ఉండుగాక। అందరికి అనంతమైత్రి!

**- మైత్రితో ఎస్.ఎన్.గోయంకా**

*(విపశ్యన ఇంగ్లీషు మాసపత్రిక 18, జూన్, 2008కు అనువాదం)*

## ముఖ్య సూచన

ధమ్మఖేత్ హైదరాబాదు కేంద్రములో క్లీనింగ్ కార్యక్రమం ఉంటుంది. అక్టోబరు 11, 12, 13 తేదీలలో మూడు రోజులపాటు పాత సాధకులు ఈ సేవా కార్యక్రమంలో పాల్గొని తమవంతు సేవాదానము చేయగలరు.

బస్సు సౌకర్యం 11వ తేదీ ఉదయం 8 గం ॥ , 8.45 ఎమరాల్డ్ హౌజ్ కోఠీ గాంధీ జ్ఞాన మందిర్ నుండి

13వ తేదీ తిరుగుప్రయాణం కొరకు బస్సు సౌకర్యం కలదు

**- ధమ్మఖేత్ యాజమాన్యము**

## ధమ్మఖేత్‌లో దీర్ఘకాలిక ధర్మసేవకై సదవకాశం

ధమ్మఖేత్ హైద్రాబాద్ కేంద్రంలో కేంద్ర నిర్వహణ (Manager) బాధ్యతలు నిర్వహించుటకు తగిన వ్యక్తి కావలెను. అభ్యర్థి విపస్సనా సాధకుడై ఉండాలి. నిత్యనియమిత సాధన చేస్తూ కనీసం సతిపట్ఠాన శిబిరం చేసినవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. భార్యాభర్తలు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హులైనవారికి తగిన గౌరవ వేతనం మరియు భోజన వసతి సౌకర్యం ఇవ్వబడుతుంది.

దరఖాస్తుతోపాటు పాస్‌పోర్టు సైజ్ ఫోటో కూడా జతపరచి **Dhammakhet, Vipassana International Meditation centre,** 12/3KM, Nagarjuna Sagar Road, Sahebnagar, Vanasthalipuram, HYDERABAD - 500 070. కు పంపగలరు.

(కనీస విద్యార్హతలు : ఏదైనా డిగ్రీ మరియు కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి వుండాలి).

ఇట్లు
ధమ్మఖేత్ మ్యానేజ్‌మెంట్


**సంవత్సర చందా రూ. 50/- , 5 సంవత్సరముల చందా రూ. 200/- ఈ క్రింది చిరునామాకు పంపి పత్రికను పొందగలరు.**

**విపశ్యన తెలుగు మాసపత్రిక,**

**విపశ్యన అంతర్జాతీయ ధ్యాన కేంద్రం, నాగార్జున సాగర్ రోడ్, వనస్థలిపురం, హైదరాబాదు - 500 070. ఫోన్ : 24240290 (ఆశ్రమం).**

***(ఆఫీసు పనిచేయు వేళలు : ఉదయం 9 గం॥ల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు)***

Postal Reg. HSE 864/2007-2009 RNI Reg. No. APTEL/2006/17745


**PRINTED MATTER**

TO


If Undelivered please return to:
**VIPASSANA INTERNATIONAL MEDITATION CENTRE,**
12/6KM, Nagarjuna Sagar Road, Sahebnagar, Vanasthalipuram,
HYDERABAD - 500 070.
Website : www.vri.dhamma.org
E-mail : info@khetta.dhamma.org



Published for Vipassana International Meditation Centre, 12/6 KM, Nagarjuna Sagar Road, Sahebnagar, Vanasthalipuram, Hyd. (A.P) -70. Ph : 040-24240290. Published by Smt. Sabrina Katakam.
Editor : Sri O. Premanand. Printed at Sai Likhita Printers, #6-2-959, Dakshin Bharat Hindi Prachar Sabha Complex, Khairatabad, Hyd. Ph : 23325979.